డ్రగ్స్‌పై అవగాహన : సీఐ రమేష్

విశాలాంధ్ర-జి.మాడుగుల : మారుమూల ప్రాంతంలో బొయితిలి పంచాయితీ కేంద్రంలో స్థానిక సీఐ రమేష్ ప్రజలతో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి పండించడం రవాణా చేయడం మధ్యవర్తులుగా వ్యవహరించడం చట్టరిత్య నేరం కావున గ్రామంలో ఉన్నవారు ప్రతి ఒక్కరు ఎలాంటి చెడు కార్యకలాపాలుకు పాల్పడదని మరియు గ్రామంలో సారాయి తయారు చేయడం అమ్మడం చేయకూడదని పాఠశాల లో కూడా పిల్లలకు డ్రక్స్ఫై అవగాహన కల్పించారు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కార దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంబాబు ఎంపీటీసీ అప్పలరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

పొంగి ప్రవహిస్తున్న సోకిలేరు వాగు

- జలదిగ్బంధంలో మూడు గ్రామపంచాయతీలు
- చింతూరు-బివిఆర్ పురం మండలాల మధ్య స్తంభించిన రాకపోకలు

విశాలాంధ్ర-చింతూరు : మండలంలోని చింతూరు నుండి వీఆర్పురం వెళ్లే రహదారిలో చౌకిలేరు వాగు ప్రమాదకరంగా ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో జలదిగ్బంధంలో మూడు గ్రామ పంచాయతీలు చిక్కుకున్నాయి. మూడు పంచాయతీల్లోని సుమారు పది గ్రామాలకు రాకపోకలు అలాగే విఆర్ పురం- చింతూరు మండలానికి రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో నాటు పడవల ద్వారా సోకిలేరుపై దాటి ప్రయాణం సాగిస్తున్నారు. చింతూరు మండలంలోని మూడు గ్రామపంచాయతీల్లో ఉన్న సుమారు ఆరుగురు గర్భిణీ స్త్రీలను, నలుగురు బాలింతలను, ప్రజలను పడవ ద్వారా ఇవతల వడ్డుకు చేర్చి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆశ్రమ పాఠశాలల్లో పంద్రాగస్టు క్రీడా పోటీలు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : రానున్న పంద్రాగస్టు పండుగ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆశ్రమ పాఠశాలలోగల విద్యార్థిని, విద్యార్థులకు పలు రకాల క్రీడా పోటీలను పాఠశాల నిర్వహణ కులు నిర్వహిస్తున్నారు. ఇక్కడి మండలంలో గల 11 ఆశ్రమ పాఠశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గల విద్యార్థిని,విద్యార్థులకు ఆటలు పోటీలను నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్క విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొంటూ పండుగ వాతావరణంతో పాఠశాలలంతా సందడి సందడిగా నెలకొంది.

రక్తహీనత నిర్మూలనకై అవగాహన అవసరం : వైద్యాధికారి రాంబాబు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : సికిన్ సెల్ ఎనీమియా (రక్తహీనత) వ్యాధిపై గిరిజనులకు అవగాహన ఎంతో అవసరమని స్థానిక వైద్యాధికారి పి.రాంబాబు చెప్పారు. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోనిగల ఆసుపత్రి ఆవరణలో గురువారం సికిన్ సెల్ ఎనీ మియా వ్యాధి నిర్మూలనకై కళాజాత కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పి .రాంబాబు మాట్లాడుతూ పుట్టిన పసికందు నుండి 40 ఏళ్ల వయసు కలిగిన ప్రతి ఒక్కరు రక్త పరీక్షలను చేయించుకోవాలి సూచించారు. రక్త పరీక్ష చేయించుకున్న తర్వాత పాజిటివ్గా వస్తే తప్పనిసరిగా వైద్యులు అందించే చికిత్సలతో పాటు సలహా సూచనలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా రక్తహీనతకు గురైన ప్రతిఒక్క వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ద్వారా ప్రతి నెల పింఛన్ రూపంలో పదివేల రూపాయలు అందుతాయి అన్నారు. అలాగే ఇట్టి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారిని అంబిక, ఎంపీహెచ్ఓ సౌరి, హెల్త్ అసిస్టెంట్ స్వామి, ఎమ్మెల్ హెచ్ పి శిరీష,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ రద్దు : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఈనెల తొమ్మిదవ తేదీ శుక్రవారం నిర్వహించనున్న మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం, శుక్రవారం ఆదివాసీ దినోత్సవాన్ని ఐటిడిఎ సమావేశ మందిరంలో నిర్వహించడంలో భాగంగా "మీకోసం" రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. మీకోసం కార్యక్రమం రద్దును దృష్టిలో ఉంచుకొని వివిధ సమస్యలపై దరఖాస్తులు అందించడానికి ప్రజలెవ్వరూ రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. ఐతే అదే ప్రాంగాణ0లో జరుగుతున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ప్రజలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని, రక్త దాన శిభిరంలో పాల్గొని విరివిగా రక్తాన్ని దానం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

రోగులకు అందుబాటులో లేని అంబులెన్స్

విశాలాంధ్ర-మారేడుమిల్లి... ప్రభుత్వాలు ఎన్ని మారిన గిరిజన బతుకులు మాత్రం మారడం లేదు మండలంలోని చట్లవాడ పంచాయతీ పరిధిలో ఉన్న పోదులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత రెండు నెలలుగా అంబులెన్స్ అందుబాటులో లేక గిరిజన ప్రజలు సొంతంగా వాహనాలు ఏర్పాటుచేసుకొని మండల కేంద్రానికి రావాల్సి వస్తుంది. గురువారం చెట్లవాడ గ్రామానికి చెందిన ఆదం రెడ్డి అనే గిరిజన యువకుడు పాము కాటికి గురై బోదులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా మెరుగైన వైద్యశాల నిమిత్తం మండల కేంద్రం తీసుకురావడానికి అంబులెన్స్ లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ప్రాణ పాయ స్థితి నుండి తప్పించుకోవడంతో ఊపిరి పీల్చుకోవాల్సి వచ్చింది. చట్ల కూడా సర్పంచ్ డి ప్రేమలత మాట్లాడుతూ తక్షణమే రోగులకు అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులను కోరడమైనది. దీనిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుబ్రహ్మణ్యం నీ వివరణ కోరగా అంబులెన్స్ మరమ్మత్తుల నిమిత్తం రాజమహేంద్రవరం పంపించడం జరిగిందని, బిల్లులు చెల్లించక మరమ్మత్తులు పూర్తయి రాజమహేంద్రవరం మెకానిక్ షెడ్ వద్దనే ఉందని, ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి వారు బిల్లుపై సంతకాలు చేస్తే అంబులెన్స్ బయటకు వస్తుందని అన్నారు. తక్షణమే ఐటిడిఏ అధికారి వారు స్పందించి బోదులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ మరియు గ్రామస్తులు కోరడమైనది.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు బలోపేతం కావాలి

- వ్యవసాయ రుణాలు మంజూరు-వసూళ్ళపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- జిల్లా సహకార సంస్థ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేసి, సంఘాలు ఆర్థిక పరిపుష్టి సాధించే దిశగా తగు చర్యలు తీసుకోవాలని తద్వారా జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ జిల్లా సహకార సంస్థ అధికారులను ఆదేశించారు. జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 22 సహకార సంఘాలూ విధులు నిర్వహిస్తున్నప్పటికీ కొన్ని సంఘాలలో కొంతమంది సభ్యులు రుణాలు చెల్లించడంలో అశ్రద్ధ వహిస్తున్నారని, అటువంటి వాటిని వసూలు చేసే భాద్యత వహించాలని సూచించారు. అదేవిధంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా వ్యవసాయ రుణాలు విస్తృతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎకరాకు లక్ష రూపాయలు మాత్రమె వ్యవసాయ రుణాలు ఇస్తున్నప్పటికీ రుణాలు వసూలు చేయడంలో శ్రద్ధ కనపరచక పోవడం పట్ల అసహనం వ్యక్త పరిచారు. సహకార సంఘాల పేరుతో జరుగుతున్నా మోషాలను అరికట్టాలని సూచించారు. గత 60 ఏళ్లుగా కొనసాగుతున్న సహకార సంఘాల వ్యవస్థలో ఉన్న విధానాలను మార్చ వలసిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తం చేసిన కలెక్టర్ అవకతవకలు జరిగితే చర్యలు తీసుకోవాలన్నారు. సహకార శాఖ అధికారులు సంఘాలను స్వంతంగా భావించాలని, సహకార సంఘాల కార్యదర్శులను భాగస్వామ్యం కల్పించి వారికి తగు సూచనలు, సలహాలు అందించాలని కోరారు. జిల్లాలో నిర్మిస్తున్న 42 గోదాముల్లో పూర్తైన ఐదు గోదాములు అద్దెకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని సంఘాలలో కంప్యూటరీకరణ జరగాలని ఆదే శించారు. చాలా మండలాలలో సహకార సంఘాలకు స్వంత భవనాలు లేనందున, మండల కేంద్రం సచివాలయాలలో నిర్మించిన స్టోర్ రూములను వారికి కేటాయించాలని జేసిని ఆదేశించారు. ఆయా గదులకు కిటికీ ఏర్పాటు, విధ్యుత్ సౌకర్యం, నెట్ కనెక్టివిటీ ఏర్పాటు చేసుకోవాలని సహకార కేంద్ర బ్యాంకు అధికారులను ఆదేశించారు. ఇ. కిషాన్ ఉపజ్ నిధి కింద గోదాములకు అక్రిడిటేషన్ చేయించా లన్నారు. డిఆర్డిఎకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు వ్యవసాయేతర రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి

- ఉపాధ్యాయులు పనితీరు మారాలి
- కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎం.ఇ.ఓలు, ఎటిడబ్ల్యూలతో గురువారం సమావేశం నిర్వహించారు. చింతూరు రంపచోడవరం అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ ఎనోల్ చేసి విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఆధార్ లేదని కథలు చెపితే ఉపేక్షించనని హెచ్చరించారు. ఎం. ఇ. ఓలు తప్పని సరిగా పాఠశాలలను తనిఖీ చేసి విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు రాకుండా బినామీ ఉపాధ్యాయులతో నడిపిస్తే ఎం.ఇ.ఓలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెండు నెలలైనా ఎన్ రోల్మెంట్ పూర్తి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. మండలాల వారీగా ఎంత మంది విద్యార్థులు ఉన్నారని ఎంఇఓలను అడిగి తెలుసు కున్నారు. టీచర్లు పాఠశాలలకు వస్తున్నారా? విద్యార్థుల కోసం ఉపాధ్యాయులా? ఉపాధ్యాయుల కోసం విద్యార్థులా? అంటూ ఎం ఇ ఓలను ప్రశ్నించారు. దగ్గరలో ఎక్కడ నెట్ వర్కు అందుబాటులో ఉంటే అక్కడకు వెళ్లి ఫేషియల్ అటెండెన్సు వేసి పాఠశాలకు హాజరు కావాలన్నారు. ఈనెల 17 పాఠశాల విద్యా కమిటీలు ఎన్నికలు నిర్వహించి వెంటనే కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించాలని సూచించారు. 18 వతేదీ నుండి పాఠశాలలో తాగునీరు, విద్యుత్తు వంటి మౌకలి సదుపాయాల పనులు చేయాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనకు రూ.2.5కోట్ల నిధులు అందు బాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాఠ్య ప్రణాళికలు తయారు చేసి అమలు చేయాలన్నారు. విద్యార్థులకు కనీసం చదవటం, రాయడం రావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. ఎం. ఓలు హెడ్ క్వార్టరులో కూర్చుంటే కుదరదని విద్యా ప్రమాణాలు పర్యవేక్షించాలని చెప్పారు. మధ్యాహ్నం భోజన పథకాన్ని పక్కా అమలు చేసి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ విద్యార్థులకు అందించాలని అన్నారు. విద్యార్థులకు బైస్ లైన్ పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. విద్యాశాఖ పిల్లలకు విద్యను అందించ దానికేనని, విద్యను అందించడంలో నిర్లక్ష్యంగా ఉంటే ఉపేక్షించ నన్నారు. విద్యార్థులను ఎబిసిడి గ్రేడుగా విభజించి, సిడి గ్రేడులో ఉన్న విద్యార్థులను బి గ్రేడుకు తీసుకుని రావాలన్నారు. అదే విధంగా ఉపాధ్యాయులకు సబ్జెక్టులు, మెథడాలజీలలో శిక్షణ అందిస్తామన్నారు. యూనియన్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. స్టూడెంట్ల కిట్లు పంపిణీ, సికిల్సెల్ ఎనిమియా పరీక్షలు, విద్యార్థుల ఆరోగ్యం, ఆశ్రమ పాఠశాలలు, ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో పారిశుద్ధ్యంపై సమీక్షించారు. అన్ని పాఠశాలలో దోమల మందు పిచికారీ పనులు నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధి కారి పి. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మండలాల ఎం బ్రహ్మాజీరావు, కొండలరావు, 11లు, ఎటిడబ్ల్యూ ఓలు పాల్గొన్నారు. రంపచోడవరం, చింతూరు అధికారులు పాల్గొన్నారు. పర్చువల్ విధానంలో పాల్గొన్నారు.

సొంతంగా వీది రహదారి నిర్మాణం

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి గ్రామం భద్రాచలం రోడ్ సోమిరెడ్డి పాలెంలో వీధి రోడ్లు సీసీ రోడ్ వెయ్యకపోవడం తో ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు మట్టి రోడ్‌లు బురద మాయంగా మారి స్థానిక ప్రజలుకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గతవారం పేపర్‌లో వొచ్చినప్పటికి సంబంధిత అధికారులు ఇప్పటికి స్పందించకపోవడంతో గురువారం స్థానిక ప్రజలు సొంత ఖర్చులతో ట్రాక్టర్ ట్రక్కుతో రాయిని తెప్పించుకుని, శ్రమదానంతో రాయిని రోడ్‌పై పెర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీశెట్టి శ్రీను, కాంతమ్మ ఇతరులు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవం అంటే పండుగ కాదు.. సమస్యల పోరాట దినం : ఏపీ రైతు కూలీ సంఘం

విశాలాంధ్ర - బెలగాం : స్థానిక గిరిజన భవన్ వద్ద ఆదివాసి దినోత్సవం సందర్భంగా గురువారం రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) జిల్లా సదస్సును రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఊయక ముత్యాలు అధ్యక్షతన నిర్వహించారు. గిరిజన దినోత్సవం జరుపుకోవడం అంటే గిరిజనుల హక్కులను సమస్యలను పట్టించుకోకుండా కేవలం అడవి తల్లి విగ్రహానికి పూల దండలు వేసి, పాలాభిషేకం చేయడం కాదని గిరిజనుల అభ్యున్నతికి కావలసిన మార్పులు, తీసుకోవలసిన చర్యల గురించి చర్చించడం అని సదస్సులో వక్తలు పిలుపునిచారు. ముఖ్యవక్తగా విచ్చేసిన రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ నేడు ప్రభుత్వాలు ఆదివాసి దినోత్సవం రోజున గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను పొగడడం, కొందరు రాజకీయ నాయకులకు సన్మానం చేయడం మనకు కనిపిస్తుందని, కానీ ఆదివాసీల హక్కులు, సమస్యల గురించి వాళ్ళ మాట్లాడటం మనకు కనిపించడం లేదన్నారు. ఇప్పటికీ పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో 171 గ్రామాలు నాన్ షెడ్యూల్ గ్రామాలుగా ఉన్నాయని, దీనివలన ఎంతోమంది గిరిజనుల భూములు భూస్వాములు, పెత్తందార్ల చేతుల్లోకి వెళ్లిపోయాయని, మరోవైపు షెడ్యూల్ గ్రామాలలో కూడా చట్టాలను అమలు చేయట్లేదని, గిరిజనుల జీవనాధారమైన భూమి, ఆదివాసుల హక్కు అందని ద్రాక్షపండులా ఉంటే, వారిని వారి ఆవాసాల నుండి ప్రాజెక్టులు, గనులు, రోడ్ల పేరిట అభివృద్ధి పేరుతో యదేచ్చగా గెంటివేతలు కొనసాగుతున్నాయని విమర్శించారు. 1/70 చట్టం, పీసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం వంటి వాటిని ఎందరో గిరిజనులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్నారని, ఇప్పుడు వాటిని పక్కనపెట్టి అడవి సంరక్షణ నియమాలు - 2023 చట్టం తెచ్చారని, ఇది ఆదివాసీలను గెంటివేసే విధంగా ఉందని దీనికి వ్యతిరేకంగా పోరాడాలని, ఉన్న చట్టాలను నిలబెట్టుకోవాలంటే మరింత స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పీడిక అసిరి మాట్లాడుతూ ఆదివాసీ ఉత్పత్తులను జిసిసి ద్వారా కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వాలు నేడు జిసిసిని నిర్వీర్యం చేస్తున్నాయని కనీసం జీడి పిక్కలను కూడా కొనుగోలు చేయకుండా కనీస మద్దతు ధరను కూడా ప్రకటించకుండా గిరిజనులను తీవ్ర దోపిడీకి గురి చేస్తున్నాయన్నారు. జిసిసి ద్వారా గిరిజనులు సాగు చేస్తున్న అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేశారు. రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ హిమరిక మిన్నారావు మాట్లాడుతూ కొండమీద గ్రామాలకు సరైన రోడ్డు సదుపాయం లేదని, త్రాగడానికి మంచినీరు కూడా దొరకడం లేదని, ఈ వర్షాలకు బురదనీరు త్రాగి బ్రతకవలసిన పరిస్థితులున్నాయని, దోమల కారణంగా మలేరియాతో అధిక మంది మరణిస్తున్నా ఆదివాసీ దినోత్సవం జరుపుతున్న ప్రభుత్వాలు ఈ సమస్యలపై కూడా దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు పి. శ్రీనునాయుడు, ఎం. భాస్కరరావు, కె. వెంకటస్వామి, కందుల పదం సర్పంచ్ తాడంగి కన్నం నాయుడు, కుంతేసు పంచాయతీ సర్పంచ్ హిమరక పెంటయ్య తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి 250 మంది గిరిజనులు పాల్గొన్నారు. గిరిజన కళాకారుల ఆదివాసి పాటలు సభను ఉత్తేజ పరిచాయి. సభ అనంతరం గిరిజన భవన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా లయన్స్ కల్యాణ మండపం వరకు ఆదివాసి ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించారు.

87 కేజీల గంజాయి పట్టివేత... ఒకరి అరెస్ట్

విశాలాంధ్ర-సాలూరు : మండలంలో బాగువలస గ్రామంలో గురువారం ఉదయం బొలోరా వాహనంలో తరలిస్తున్న 87.29 కేజీల గంజాయిని పట్టుకొని ఒకరని అరెస్ట్ చేయడంతో పాటు బొలోరా వాహనాన్ని సీజ్ చేశామని పార్వతీపురం మన్యం జిల్లా ఎఎస్పీ సునీల్ సిరోన్ తెలిపారు. గురువారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లవద్ద మీడియా ఎదుట నిందుతుడిని ప్రవేశ పెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని హుగ్లీ జిల్లా నౌప్ పూర్ గ్రామానికి చెందిన బలిస్తార్ సింగ్ UP 32 FX 2752 బొలేరా వాహనంలో ఆంధ్ర-ఒడిషా సరిహద్దు ప్రాంతం నుండి బీహార్ తరలిస్తుండగా బాగువలస వద్ద సాలూరు పోలీసులు పట్టుకున్నారన్నారు. నిందితుడు బలిస్తార్ సింగ్ మూడేళ్ల క్రితం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సిలిగురి పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తుండగా పట్టిబడి రెండున్నరేళ్ల శిక్ష అనుభవించి ఇటీవల బెయిల్‌పై విడుదల అయ్యారన్నారు. గంజాయి రవాణాకు నిందితుడు అలవాటు పడ్డాడన్నారు. బొలేరా వాహనంపై భాగాన్ని తొలగించి దానిలోపల గంజాయి పొట్లాలని అమర్చి మరల యధావిధిగా పైభాగాన్ని అమర్చి రవాణా చేస్తున్నారని పోలీసులకు అందిన ముందస్తు సమాచారం మేరకు నిందితుడిని, గంజాయి రవాణా చేస్తున్న వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్నామన్నారు. 41 ప్యాకెట్లలో ఉన్న గంజాయి విలువ నాలుగు లక్షల యాభైవేల రూపాయలు ఉంటుందన్నారు. నిందితుడి వద్ద నుండి పదమూడు వేల రూపాయలు నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. గంజాయి తరలిస్తున్న వాహనం పట్టుబడగా ముందుగా వెళ్తున్న పైలెట్ వాహనం తప్పించుకుందన్నారు. గంజాయి అక్రమ రవాణాలో ఎవరెవరి ప్రమేయం ఉన్నదో కేసు దర్యాప్తులో తెలుస్తుందన్నారు. గంజాయి సరఫరాతో పాటు వినియోగించే వారి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా సహకరించి ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియపర్చాలని కోరారు. పట్టుబడిన నిందితుడిపై ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం కేసు నమోదుచేసి రిమాండ్‌కి పంపించామన్నారు. విద్యార్థులు, యువత మత్తుపదార్థాల జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ బాలకృష్ణ, ఎస్సై వెంకటరమణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి

కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని స్థానిక శాసనసభ్యులు బోనెల. విజయచంద్ర అన్నారు. గురువారం పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కల్పించుటకు ఏర్పాటు చేసిన కరపత్రాలను,వాల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు క్యాన్సర్ పై అవగాహన చాలా అవసరమని పిఎంపి సభ్యులు క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి సింహాచలం, కార్యదర్శి నడిమింటి గోపాల నాయుడు, జాయింట్ సెక్రెటరీ బివి రమణ, మండల అసోసియేషన్ అధ్యక్షులు పి.శ్రీరాములు, డి.గౌరు నాయుడు, యం. చిరంజీవి టిడిపి నాయకులు బార్నాల సీతారాం, గుంట్రెడ్డి రవికుమార్, పాల్గొన్నారు.

ఎస్ఎంసి చైర్మన్ల ఎన్నిక శతశాతం పూర్తి

విశాలాంధ్ర-కురుపాం : మండలంలో ఎస్ఎంసి చైర్మన్లు శతశాతం ఎన్నిక పూర్తయినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 173 పాఠశాలలు ఉండగా అన్ని పాఠశాలలకు మెంబర్లు, చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, ఎన్నిక పూర్తయిందని మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాల చైర్మన్గా తంగుడు గౌరీ శంకర్,వైస్ చైర్మన్‌గా ఆకుల శ్రావణి,జిల్లా పరిషత్ పాఠశాల చైర్మన్గా సువ్వాన సుధారాణి, వైస్ చైర్మన్‌గా ముత్త సూరనారాయణ, గురుకుల పాఠశాల చైర్మన్‌గా వి.ధాలమ్మ, వైస్ చైర్మన్‌గా జి.సీతారాం ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

నీతిఅయోగ్ లక్ష్యం సాధించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : ఆశావహ జిల్లాలో భాగంగా నీతిఆయోగ్ లక్ష్యం సాధించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం నీతిఆయోగ్ అధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొన్నారు. నీతి ఆయోగ్ సూచించిన లక్ష్య సాధనలో జిల్లాలు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ అక్టోబరు 6నాటికి సమగ్రమైన కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. నీతిఆయోగ్ నిర్దేశించిన సూచికలు అన్నిటిలో మంచి ఫలితాలు సాధించింది. ఆశావహ జిల్లాలలో ఆదర్శంగా ఉండాలని ఆయన చెప్పారు. ఆశావహ జిల్లా సూచికలు సాధించడానికి అనేక అంశాలు దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. సంపూర్ణ పోషణ, నైపుణ్య అభివృద్ధి, ప్రకృతి వ్యవసాయం తదితర రంగాల్లో గణనీయమైన అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. సాధ్యమయ్యే ప్రతి అంశాన్ని గుర్తించి మంచి ప్రణాళిక తయారు చేసి, ఆశావహ జిల్లాగా ప్రగతి సాధించగలమని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర రాజు, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి ఎం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాట్లను గురువారం పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బృంద నృత్యాలు, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసే ప్రదర్శన శాలలు అందరినీ అవగాహన, ఆలోచింప చేసే విధంగా ఉండాలని సూచించారు. నాణ్యమైన భోజన వంటకాలను అందించాలన్నారు. వర్షం పడినా ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ ప్రూఫ్ పగోడాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం వేదికను పరిశీలించారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభం అవుతుంది. అల్లూరి సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణ, అభివృద్ధి పనులకు శంఖు స్థాపన, శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన శాలల సందర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, అతిథుల సందేశాలు, గిరిజన పెద్దలకు సత్కారాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోబిక, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఎస్.సేధు మాధవన్, ఆర్డీఓ కె.హేమ లత, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి ఎస్. శాంతీశ్వరరావు, రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారి ఎమ్.జేమ్స్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులు అభివృద్ధి చేయాలి

ఉత్తరాంధ్ర అభివృద్ధి ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి అజయ్ శర్మ

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులు మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి అజయ్ శర్మ అన్నారు. గురువారం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో బాధపడుతున్నట్లు రోగులతో మాట్లాడి వారికి అందుతున్నటువంటి వైద్యంపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రిలో గల ఓపి, బ్లడ్, బ్యాంకు, ల్యాబ్ మెను క్షుణంగా పరిశీలించి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శోభారాణిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన్యం జిల్లాలో ఎక్కువగా మలేరియాతో వ్యాధితో బాధపడుతున్నారని కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో బెడ్స్ లేక ఒక్కొక్క బెడ్ మీద ఇద్దరు ముగ్గురు చొప్పున రోగులు వైద్యం పొందుతు ఇబ్బందులకు గురవుతున్నారని కావున 50 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయింది కానీ ఇంతవరకు ప్రారంభించలేదని గైనకాలజిస్ట్ ఉన్నప్పటికీ ఆపరేషన్ థియేటర్ లేకపోవడం వల్ల ఇక్కడ ఆపరేషన్ చేయవలసిన కేసులు పార్వతిపురం రిఫర్ చేయవలసి వస్తుందని ఆపరేషన్ థియేటర్ తో పాటు 50 పడకల ఆసుపత్రిను వెంటనే ప్రారంభించి దానికి ఉండవలసినటువంటి మౌలిక వసతులు కల్పించాలని అలాగే 12 వైద్య అధికారులు ఉండవలసిన ఆసుపత్రిలో కేవలం ఆరుగురే ఉండటం ప్రభుత్వానికి ఏమాత్రం సమంజసం కాదని అన్నారు. అలాగే స్టాఫ్ నర్సులు ఇద్దరు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులు ఉండి మిగతావారు అవుట్ సోర్సింగ్ పద్ధతిన ఉండటం సమంజసం కాదని వెంటనే రెగ్యులర్ సిబ్బందిని నియమించాలన్నారు.రోగులకు అందిస్తున్నటువంటి ఫుడ్డు కేవలం ఒక రోగికి 80 రూపాయలు పెట్టడం వల్ల ఫుడ్డు పెట్టినటువంటివారు ఇబ్బంది గురై నాణ్యంగా పెట్టలేకపోతున్నారని కావున ఒక రోగికి 150 రూపాయలు చొప్పున కేటాయించాలని అలా అయితే రోగి కి నాణ్యమైన ఫుడ్‌ను అందించగలరని పైసమస్యలన్నీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ప్రజల ప్రజలకు సంపూర్ణంగా వైద్యం అందించాలని ఉత్తరాంధ్ర ఐక్యవేది తరుపున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఐక్యవేద నాయకులు ఎం. ప్రదీప్ కుమార్, పి.ఎస్. ప్రసాద్ రావు, గిరిజన సంఘ నాయకులు ఎం. శ్రీనివాసరావు, పువ్వల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం

విశాలాంధ్ర-కురుపాం : ఆర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం నిర్వహించారు. ఆదివాసీల హక్కులు గిరిజన సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షించుకోవాలని గిరిజన చట్టాలు హక్కుల పైన సంస్థ డైరెక్టర్ సన్యాసిరావు అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం కన్సల్టెంట్ ఉమా జ్యోతి మాట్లాడుతూ ఆదివాసీలకు దొరికినటువంటి అటవీ ఫలసాయఉత్పత్తులతో వైవిధ్యం పెంపొందించుటకు ఆర్ట్స్ దత్తత గ్రామాల్లోని యువతకు నైపుణ్య అభివృద్ధి శిక్షణలు అందిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు యూత్ లీడర్స్ వాలంటీర్స్ హాజరు కావడం జరిగింది.

ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాపాడే విధంగా ఆగస్టు 9వ తేదీన జరగబోయే ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గల హెచ్ గ్రౌండ్‌వద్ద నిర్వహిస్తున్న కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం మండలం ఆదివాసి సంఘ నాయకులు, ఉద్యోగులు, మేధావులు, ప్రజాపతినిధులు ప్రజలు, మరియు యువత హాజరై జయప్రదం చేయాలని గిరిజన సమైక్య జిల్లా కన్వీనర్ పువ్వల ప్రసాద్, గంగరాజు కోరారు. ప్రపంచంలో 40 కోట్ల ఆదివాసీ జనాభా కోసం 1994 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకునే విధంగా డిక్లరేషన్ ఇవ్వడం జరిగిందని ఆనాటి నుండి నేటి వరకు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అయినా నేటిక అనేక గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యాలు లేక విద్య వైద్యం అందక డోలీ మోతలతో ఈరోజు కు కూడా కొనసాగే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులు కాలరాసే విధంగా ఉన్నాయని ఇలాంటి సందర్భంలో మన పాలకులు కూడా గిరిజన హక్కులను కాపాడటంలో వెనుకంజి వేయబోతున్నారని కాబట్టి ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మన పాలకులు ఆదివాసి గిరిజన ప్రజలకు సంబంధించిన చట్టాలను పకడ్బందీగా అమలుచేసే దిశగా ఆలోచించాలని అలాగే గౌరవనీయులైన నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నూతనంగా సీఎం అయిన వెంటనే మెగా డీఎస్సీ పేరున 16,347 పోస్టులను ప్రకటించడం శుభ పరిణామం అయితే దీనికి సంబంధించి ఆదివాసి నిరుద్యోగ యువకులకు ఎటువంటి ఉపయోగం లేదని కావున ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ ప్రకటించే విధంగా జీవో నెంబర్3 ని చట్టపరం చేయాలని ఆ విధంగా చేస్తే ఆదివాసి గిరిజన నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందని అలాగే 1/70 చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని అలాగే అన్ని గిరిజన గ్రామాలకి రహదారి సౌకర్యాలతో పాటు విద్య వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. అలాగే జనాభా ప్రాతిపదికన 8.3% నిధులు గిరిజన ప్రజలకు కేటాయించాలని అలాగే గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించాలని ఈ విధంగా గిరిజనులకు అన్ని విధాలుగా రక్షణ కల్పించే విధంగా చట్టాలతో పాటు నిధులు కేటాయించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆగస్టు 9వ తేదీన జరుగుతున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా గిరిజనులకు అన్ని విధాలుగా రక్షణ కల్పించే విధంగా ఆలోచించాలని, ఈసందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి విన్నవించు కుంటున్నాము అలా కాకుండా ప్రపంచం ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9న జరుపుకొని తర్వాత గిరిజన సమస్యలను పట్టించుకోకుండా పదవులు పొందిన తర్వాత కాలయాపన చేయడం తగదని కాబట్టి ఈ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గిరిజన హక్కులకు రక్షణ కల్పించే విధంగా మన పాలకులు ఆలోచించాలని ఈ సందర్భంగా పాలకులకు తెలియ జేయుచున్నాము అని తెలిపారు.

మేము సైతం... రక్తదాన ఉద్యమం

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా రక్తదాన ఉద్యమం చేపట్టింది. "మేము సైతం" పేరుతో ఉద్యమం చేపడుతోంది. స్థానిక రక్త డిమాండ్‌ను తీర్చడం, దీర్ఘకాలిక రక్త కొరతను పరిష్కరించడం, రక్తదానం యొక్క ప్రాముఖ్యత మరియు ప్రాణాలను రక్షించడంలో దాని ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించడం, జిల్లాలో సాధారణ రక్తదాతల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ప్రధాన లక్ష్యంగా చేపట్టారు. అన్ని మండలాల్లో శిబిరాలు నిర్వహించేలా కార్యక్రమాన్ని రూపొందించారు. జిల్లాలో 50 రోజుల వ్యవధిలో మొదటి దశ పూర్తవుతుంది. వారం రోజుల నుంచి పది రోజుల వ్యవధిలో మండలాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో రక్తదాతగా నమోదు చేసుకోవడానికి వెబ్ పోర్టల్ ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో శిబిరంలో కనీసం 50 యూనిట్లు సేకరించాలని జిల్లా యంత్రాంగం ఆలోచిస్తోంది.

ఆగస్టు 9న ప్రారంభోత్సవం : ఆగస్టు 9వ తేదీన పార్వతీపురంలో "మేము సైతం" ప్రారంభం కానుంది. జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరత ఉందని, ప్రత్యేకించి ప్రసవాలు, ప్రమాదాల సమయంలో కొన్ని సమయాల్లో చాలా అసౌకర్యానికి గురవుతున్నామన్నారు. రక్తాన్ని సేకరించేందుకు, అన్ని బ్లడ్ గ్రూపుల లభ్యతను చూడడానికి "మేము సైతం" ప్రారంభించామని అన్నారు. మండలంలో రక్తదాన శిబిరాలను సమన్వయం చేసేందుకు మండల స్థాయిలో ఎంపిడిఓలు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని, జిల్లాకు జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగా ఎస్.ఎస్ శోబిక ఉంటారని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కార్యక్రమ షెడ్యూల్‌ను ప్రకటించారు : 2024 ఆగస్టు 9వ తేదీన పార్వతీపురంలో ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం జరుగుతుందని, ఆగస్టు 12వ తేదీన గుమ్మలక్ష్మీపురంలో, ఆగస్టు 26వ తేదీన కురుపాంలో, సెప్టెంబర్ 5న పాలకొండలో 15వ తేదీన సీతంపేటలో, 28వ తేదీన పాచిపెంటలో, అక్టోబర్ 2న వీరఘట్టంలో, 12వ తేదీన జియ్యమ్మవలసలో, 22వ తేదీన సీతానగరంలో, నవంబర్ 2న బలిజిపేటలో, 14వ తేదీన సాలూరులో, 26వ తేదీన భామినిలో, డిసెంబర్ 1వ తేదీన మక్కువలో, 10వ తేదీన కొమరాడలో, 24వ తేదీన గరుగుబిల్లిలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలను గుర్తుచేసిన నిడగల్లు ఎస్ఎంసి ఎన్నిక

ఏఎస్పీ, సీఐ, ఎస్ఐల పర్యవేక్షణ

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని గురువారంనాడు పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు జరగ్గా మండలంలోని 62 పాఠశాలలకు గాను 59 పాఠశాలల్లో సభ్యుల ఎన్నిక పూర్తయిన పిదప చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికలు పూర్తికాగా నిడగల్లు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, అంటిపేట కొత్తవలస ప్రాథమిక పాఠశాలల్లో కోరంలేని కారణంగా ఎన్నికల వాయిదా పడ్డాయి. ఎక్కువ పాఠశాలల్లో అధికార పక్షం అభ్యర్థులే చైర్మన్‌లు అయ్యారు. నిడగల్లు గ్రామంలోని రెండు ప్రాథమికపాఠశాలల్లో ఒకటి టిడిపి, మరొకటి వైఎస్ఆర్సిపి అభ్యర్థులు విజయంసాధించగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాత్రం స్థానికసంస్థల ఎన్నికల వలే ఎస్ఎంసి ఎన్నికలు జరిగాయి. ఎన్నికల పరిస్థితిని పరిశీలించిన ఎస్సై రాజేష్ ఉన్నతాధికారులకు నివేదించగా సిఐ రవికుమార్ విచ్చేసి సభ్యుల ఎన్నికల పూర్తయిన తర్వాత నోటీసు బోర్డులో వారి వివరాలు పెట్టేవరకు ఉండడం గమనార్హం. పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పి సునీల్ షరోన్ కూడా విచ్చేసి తగు సూచనలు జారీ చేశారు. స్పెషల్ పోలీస్ ని కూడా తెప్పించి పహార కాయించారు. వైయస్సార్సీపి నుండి పోటీ చేసిన చైర్మన్ అభ్యర్థి విజయానికి వైఎస్ఆర్సీపీ నాయకులు దగ్గరుండి తల్లిదండ్రులను వాహనాలద్వారా పాఠశాలకు రప్పించారు. మూడవతరగతి నుండి పదవతరగతి వరకు సభ్యులు ఎన్నికకు తల్లిదండ్రులు పెద్దఎత్తున హాజరు కావడంతో సీఐ రవికుమార్ ఎస్సై రాజేష్ పోలీస్ సిబ్బంది స్పెషల్ పోలీస్ దగ్గరుండి సభ్యుల ఎన్నిక సక్రమంగా జరిగేలా తగు చర్యలు తీసుకున్నారు. ఉన్నత పాఠశాలలోని మూడునుండి 10వ తరగతులలో ఏడు తరగతులకు కోరం సరిపోగా వాటి మెంబర్లను ఎన్నుకోగా 7వ తరగతి కోరం లేక వాయిదా వేశారు. నిడగల్లు జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలకు టిడిపికు చెందిన తల్లిదండ్రులు హాజరు కాకపోవడం గమనార్హం. దీంతో రెండో పూట నిర్వహించాల్సిన చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక కూడా వాయిదా వేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ తెలిపారు. ఈ ఉన్నత పాఠశాలలో ఎన్నికలు జరిగే సమయంలో మండల విద్యాశాఖఅధికారి జి సూరిదేముడు, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి వై హరిప్రసాద్ పి భానుమూర్తులు కూడా విచ్చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని జిల్లా అధికారులకు నివేదించారు. ఎక్కడ ఎన్నికల జరుగుతున్న తీరును స్థానిక టిడిపి నాయకులు ఎమ్మెల్యే విజయ్ చంద్రకు కూడా ఎప్పటికప్పుడు తెలియజేశారు. నిడగల్లులోని వైఎస్సార్ సీపీ నేతలు కలిసికట్టుగా ఉండి వారి అభ్యర్థిని చైర్మన్‌గా , వైస్‌చైర్మన్‌గా చేసేందుకు అన్ని ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేయగా చివరకు కోరం లేక ఎన్నిక వాయిదా పడడంతో వారు తిరిగి వెళ్లారు. ఏదేమైనా ఇక్కడ టిడిపి జనసేన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తోపాటు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని పాఠశాల వద్ద ఉండటం గమనారహం. 7వతరగతిలో కోరంలేక సభ్యుల ఎన్నిక వాయిదాపడడం,చైర్మన్ వైస్ చైర్మన్ల ఎన్నిక వాయిదా పడటంతో పోలీసు యంత్రాంగం, పాఠశాల ఉపాధ్యాయులు ఊపిరిపీల్చుకున్నారు.

పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో గైనిక్, కార్డియాలజిస్టు, న్యూరాలజిస్టులను నియమించాలి

- సూపర్ స్పెషాలిటీ పనులు త్వరితగా పూర్తి చేయాలి
- ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజశర్మ డిమాండ్

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం జిల్లా కేంద్ర ఆసుపత్రి చాలా అధ్వనంగా ఉందని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ.అజశర్మ అన్నారు. గురువారం జిల్లా పర్యటనలో భాగంగా స్థానిక పార్వతీపురం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని, నిర్మాణంలో గల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించారు. పలు వార్డుల్లో ఉన్న రోగులను కలిసి వారి సమస్యలతోపాటు భోజనం మెనూలను అడిగి తెలుసు కున్నారు. సిబ్బందిని వర్కర్లను ఆస్పత్రి పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి మెడికల్ సూపర్నెంట్ బి.వాగ్దేవిని కలిసి వైద్య అభివృద్ధికి చేపడుతున్న కృషిపై చర్చించారు. ఈ సందర్భంగా అజశర్మ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో పేదలకు వైద్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రులలో పార్వతీపురం ఒకటని, ఇందులో 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దారని, జిల్లా ఏర్పాటు అనంతరం దీన్ని జిల్లా కేంద్రియ ఆసుపత్రిగా అభివృద్ధి పరచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నేటికీ మూడేళ్లు గడుస్తున్న ఎటువంటి అభివృద్ధి లేదని మండిపడ్డారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది కొరత చాలా ఎక్కువగా ఉందని, సాంకేతికత అభివృద్ధి చెందుతున్న నేటి తరుణంలో డోలీల మోతలతో గర్భిణీ మహిళలు బాధపడటం బాధాకరమని, పేదలకు చేరువలో మెరుగైన వైద్య అభివృద్ధి కొరకు గైనకాలజిస్ట్, కార్డియాలజిస్ట్, న్యూరాలజిస్టులను నియమించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులను ప్రైవేటు లేదా ఏ ఇతర ప్రాంతాల ఆసుపత్రులకు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ వైద్యులపై ఉందని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఆసుపత్రి సూపరిండెంట్ వాగ్దేవిని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి, సిఐటియు నాయకులు బంకురు సూరిబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె. రాజు, నాయకులు టి.అఖిల్, పి.రాజశేఖర్ పాల్గొన్నారు.

2047 నాటికి సికిల్‌సెల్‌ను పారద్రోలుదాం

కళాజాత వీధి నాటిక ప్రదర్శన ద్వారా 'కళాజాత' అవగాహన

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రాణాంతక వ్యాధి అయిన సికిల్ సెల్ ఎనిమియాను 2047 నాటికి దేశం నుండి పారద్రోలుదామని ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు కే.సౌమ్య, కే రాజా రవీంద్రనాథ్ చౌదరి లు అన్నారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాడేరు ఐటిడిఎ పాడేరు పిఓ నేతృత్వంలో డిఎంఅండ్‌హెచ్ఓ ఆదేశాల మేరకు మన్య ప్రాంతంలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండేసి కార్యక్రమాలుగా నిర్వహిస్తున్న కళాజాత ప్రదర్శన క్రమంలో భాగంగా గురువారం ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చింతపల్లి ఏకలవ్య పాఠశాల, స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ల వద్ద సికిల్ సెల్ ఎనిమియాపై నిర్వహించిన కళాజాత ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైద్యులు సౌమ్య, రాజా రవీంద్రనాథ్ చౌదరి లు మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా ఏవిధంగా వస్తుంది. వస్తే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, రక్త పరీక్షలు చేయించుకోవాలని, క్రమం తప్పకుండా మందులు వాడాలని, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అదే క్రమంలో ఆవ్యాధి కలిగిన వారు ఎక్కువగా నీరు తాగాలని, క్రమం తప్పకుండా హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడం వలన వచ్చే సీజనల్ వ్యాధు లైన దోమ, ఈగ కారక మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్‌ల నుండి రక్షణ పొందేందుకు విధిగా దోమతెరలు వాడాలని సూచించారు. సికిల్ సెల్ ఎనిమియా వ్యాధిని 2047 నాటికి దేశం నుండి పారద్రోలాలని అందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. వి ఎస్ ఆర్ రూరల్ మీడియా రాజమండ్రికి చెందిన కళాకారులు రఘురాం, వి ఉదయ్ లు కళాజాత ప్రదర్శన వీధి నాటికను ప్రదర్శించి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో కళా జాతాలు

విశాలాంధ్ర-చింతూరు : ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశానుసారం చింతూరు పీవో కాపూరి చైతన్య ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎంహెచ్ఓ పుల్లయ్య ఆధ్వర్యంలో మోతుగూడెంలోని హైస్కూల్లో, సుకుమామిడి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలో కళాజాతాలు నిర్వహించారు. రాజమహేంద్రవరం వి.ఎస్.ఆర్. రూరల్ మీడియా కళాకారులు జానపద గీతాలు హాస్యవలరి వీధి నాటికతో ఆరోగ్య విషయాలు మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య సూత్రాలపై అలాగే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి యొక్క లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలు రక్త పరీక్షవల్ల ఈ వ్యాధిని నిర్ధారణ చేయవచ్చు అప్పుడే పుట్టిన పిల్లవాడు మొదలుకొని 40 సంవత్సరాల వయసు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పరీక్ష చేయించుకోవాలన్నారు. గవర్నమెంట్ ఆసుపత్రిలో ఉచితంగా ఈ పరీక్షలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మోతుగూడెం పిహెచ్సి డాక్టర్ ప్రజ్ఞ, డాక్టర్ నఫియా సుల్తాన్ ఆధ్వర్యంలో హెల్త్ సిబ్బంది వారి సంరక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

రహదారి భద్రత, జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-మక్కువ : మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద సాలూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జెవిఎస్ఎస్ఎస్ ప్రసాద్ విద్యార్థులకు రహదారి భద్రత విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గురువారం విద్యార్థులతో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరికైనా ప్రమాదం జరిగితే వెంటనే ప్రతి ఒక్కరు స్పందించి స్థానిక ఆసుపత్రిలో చేర్పించి నట్లయితే గాయపడిన వ్యక్తి ప్రాణాలు కాపాడుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. యువత మద్యం సిగరెట్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా జాగ్రత్త పడాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి నారాయణ రావు సిఎంఓ రోడ్ సేఫ్టీ అధికారి ఎన్ఎస్ఎస్ సిబ్బంది రవాణా శాఖ సిబ్బంది జూనియర్ కాలేజ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

అర్‌టిసి బస్టాండ్ సమస్యలపై ఐటిడిఏ పిఓకి వినతి

విశాలాంధ్ర-చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పరిస్థితి దయనీయంగా ఉందని ఎటు చూసినా అపరిశుభ్రత దుర్వాసన వెదజల్లుతుందని పేర్కొన్నారు.కనీస శుభ్రతకి నోచుకోకుండా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మరుగుదొడ్లు మెయింటినెన్స్ లేక శు భ్రంగా లేవని, దీనికి తోడు పక్కనే ఉన్న బాలికల ఆశ్రమ పాఠశాల నుండి వచ్చే వ్యర్థాలు బస్టాండ్ బయట, పాఠశాల ప్రహరీ గోడ పక్కన వేయటం వల్ల సమీపంలోని అన్ని కుటుంబాలకు,ప్రజలకు తీవ్ర అనారోగ్యాల పాలు చేస్తున్నాయన్నారు. మూడు రాష్ట్రాల సరిహద్దు అయిన చింతూరు బస్టాండ్ అభివృద్ధికి నోచుకోకుండా దయనీయంగా ఉందని కిటకాలు పాముల స్థావరాలుగా మారిందని కనీస భద్రతకు కరువైందని తక్షణమే బస్టాండ్ కి ఒక మనిషిని నియమించి పరిశుభ్రంగా ఉంచి బస్టాండ్ అభివృద్ధి చేయాలని పిఓని కోరుతూ ఐటిడిఏ పిఓ కాపూరి చైతన్యకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్లిపూడి సతీష్, వీరబోయిన రాజ్ కుమార్, షాహీద్, వెంకన్న,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'అడవి తల్లికి' పాలాభిషేకం

విశాలాంధ్ర-బెలగాం : గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా 'అడవితల్లి' విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతీపురం చర్చి సెంటర్‌లో పార్వతీపురం ఐటిడిఏ పిఓ, ఎస్. సేధు మాధవన్, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రలకు గిరిజన సంఘాల నాయకులు సాధర స్వాగతం పలుకుతూ సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఐటిడిఏ కార్యాలయం వరకూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ ఆవరణలో గల అడవి తల్లి విగ్రహానికి పూజలు నిర్వహించి, పాలాభిషేకం నిర్వహించారు. గిరిజన ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయూ ఆరోగ్యాలతో ఉండేలా చూడాలని అడవి తల్లిని వేడుకొన్నారు. ఈకార్యక్రమంలో పలు గిరిజన సంఘాల నాయకులు పాలక రంజిత్ కుమార్, పల్ల సురేష్, ఆరిక చంద్రశేఖర్, ఇంటికుప్పల రామకృష్ణ, దుక్క సీతారాం, మంచాల పారమ్మ, కోలక గౌరమ్మ, బిడ్డిక రామారావు, మంచాల ఈశ్వరరావు, బిడ్డిక తమ్మయ్య, జలుమూరి మణికుమార్, ఉర్లక నాగార్జున, మాలతీ దొర, చెల్లూరి సీతారాం, ఆరిక ప్రభాకరరావు, నిమ్మక జయరాజ్, జట్ల బంగార్రాజు, లోవరాజు, కె.టి బాబ్జీ, అద్దాకుల గీతారాణి, అడారి రమణ, మధు, బొత్తాడ గౌరి శంకర్రావు, మండల గిరిధరరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను కలవడం ఆనందంగా ఉంది

జీకే.వీధి ఎంపీపీలు అనూష దేవి, కుమారిలు

విశాలాంధ్ర-చింతపల్లి : వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలవడం తమకెంతో ఆనందంగా ఉందని చింతపల్లి, జీ కే వీధి ఎంపీపీలు కోరాబు అనూషదేవి, బోయిన కుమారిలు అన్నారు. స్థానిక సంస్థల ఎం ఎల్ సి ఎన్నికల నేపథ్యంలో చింతపల్లి, జీ కే వీధి మండలాల నుంచి జడ్‌పీటీసీలు, ఎంపీటీసీ లతో కలిసి అమరావతి వెళ్లిన వారు పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు, అరకు ఎంపీ గుమ్మ తనూజారాణి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీ గొడ్డేటి మాధవిల ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మన్య ప్రాంత సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మన్య ప్రాంతంలో పార్టీ పరిస్థితి పై ఆయన వారిని అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ అధైర్య పడవలసిన అవసరంలేదని, ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి అప్పుడే ప్రజల నుంచి వ్యతిరేక పవనాలు వీస్తున్నా యనీ, భవిష్యత్తు మనదే అని భరోసా ఇచ్చినట్లు, మన్య ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించినట్లు ఎంపీపీలు అనూషదేవి, కుమారిలు తెలిపారు.

పట్టుబడిన నాటుసారా

విశాలాంధ్ర-మక్కువ... మన్యం జిల్లా మక్కువ మండలంలో మక్కువ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన కేసుల్లో పట్టుబడిన నాటుసార మరియు వైన్ బాటలను సారా 647 లీటరు మరియు మద్యం బాటిల్ 155లు ఏఎస్పి సునీల్ షారోన్ ఆధ్వర్యంలో సంరక్షణలో మక్కువ ఎస్ఐ నరసింహమూర్తి ధ్వంసం చేయడమైనది.

బలమెల జలాశయం నీటి వినియోగంపై సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-సీలేరు... ఆంధ్రా ఒడిశా ఉమ్మడి నిర్వహణలో ఉన్న బలిమెల జలాశయం నీటి వినియో గంపై ఒడిశా చిత్రకొండ ఓహెచ్‌పిసి కార్యా లయంలో ఇరురాష్ట్రాల అధికారులు సమావేశమై చర్చించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు బలిమెల జలాశయం 1487.90 అడుగుల నీటిమట్టానికి చేరుకోగా, బలిమెలలో 48.3825 టిఎంసిలు, జోలాపుట్ జలాశయం 2738.90 అడుగుల నీటిమట్టానికి చేరుకోగా ఇక్కడ 22.1459 టిఎంసిల నీటి నిల్వలు ఉన్నట్లు, అలాగే కురుస్తున్న వర్షాలకు ఈ నెలాఖరు నాటికి బలిమెలలో 22లో టిఎంసిలు, జోలాపుట్‌లో 10.4000 టిఎంసిల నీరు వచ్చి చేరుతుందని లెక్కలు కట్టారు. దీంతో బలిమెల, జోలాపుట్ రెండు జలాశయాల్లో 103.5284 టిఎంసిల నీటి నిల్వలుగా లెక్కించారు. ఇందులో ఏపీ వాటా 53.8407 టిఎంసిలుగా, ఒడిశా వాటా 49.6877 టిఎంసిలుగా పంపకాలు చేశారు. అలాగే 2024-2025 నీటి సంవత్సరంలో జులై నెలలో ఒడిశా 7.6755 టిఎంసిల, ఆంధ్రా తన వాటాగా 3.5225 టిఎంసిలను వినియోగించుకున్నట్లు లెక్కలను తేల్చారు. దీని ప్రకారం ఒడిశా ఆంధ్రా కంటే 4.5558 టిఎంసిల నీటిని అధికంగా వినియోగించుకున్నట్లు ఇరురాష్ట్రాల అధికార్లు నిర్ధారించారు. ప్రస్తుతం ఇరు రాష్ట్రాల గ్రిడ్ డిమాండ్ అవసరాల మేరకు ఆంధ్రాకు 1000 క్యూసెక్కులు, ఒడిశాకు 3100 క్యూసెక్కుల నీటిని బలిమెల జలాశయం నుంచి వినియోగించుకోవడానికి ఇరురాష్ట్రాల మధ్య అంగీకారం కుదిరింది. ఈ కార్యక్రమలో ఒడిశా తరపున పొట్టేరు ఇరిగేషన్ ఛీఫ్ కనస్ట్రక్షన్ ఇంజనీర్ పితబాస్‌శెట్టి, చిత్రకొండ ఎర్త్ డ్యాం డివిజన్ ఎస్ఈ రమాకాంతపాత్రో, ఎర్త్ డ్యాం డివిజన్ ఏఈఈ తుషార్ రంజన్‌కుంతే, ఏఈ గదాదర్ ప్రధాన్, బలిమెల హైడ్రో పవర్ ప్రాజెక్టు జనరల్ మేనేజర్ కృపాసిందు, బిస్వాల్, డిప్యూటీ జనరల్ మేనేజర్ జ్యోతిర్మయిదాస్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు ఓఎం ప్రకాష్‌నాయక్, రాకేస్‌పాణిగ్రహిలు పాల్గనగా ఆంధ్రా తరపున ఏపీ జెన్‌కోకు చెందిన సీలేరు కాంప్లెక్స్ ఇన్‌చార్జ్ ఎస్ఈ బి.చంద్రశేఖర్‌రెడ్డి, డిఈఈ వెంకటమధు, ఏఈఈలు సిహెచ్.సురేష్, కెఎస్.అనుదీప్‌లు పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గ్రామాల్లో జండాలు ఎగురవేయాలి

విశాలాంధ్ర-గంగవరం : ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఈ ఆదివాసి గ్రామంలో ఆదివాసి జెండాను ఎదురవయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి హక్కుల సంఘీభావం కన్వీనర్ పండ సిద్ధార్థ దొర పిలుపునిచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 9,10 తేదీలలో జరుగుతున్న కార్యక్రమాల్లో తాము పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. 'ఆదివాసీ హక్కుల సంఘీభావ వేదిక' ఆధ్వర్యంలో తమ ఆదివాసీ గ్రామాల్లో యువత ముందుకు వచ్చి ప్రతి గ్రామంలో ఆదివాసీ జండాలు ఎగురవేయాలని ఆయన సూచించారు.

అడవుల కార్పొరేటీకరణను వ్యతిరేకిద్దాం...

ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంకల మాధవరావు

విశాలాంధ్ర-దేవీపట్నం : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం డివిజన్ దేవీపట్నం మండలం గంగవరం గ్రామంలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని ఆదివాసి సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు రంపచోడవరం డివిజన్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి అధ్యక్ష వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మాధవరావు మాట్లాడుతూ ఆగస్టు 9 అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ను పురస్కరించుకొని అడవులు కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా ఆదివాసీల అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 1982లో అంతర్జాతీయంగా 70 దేశాలకు చెందిన 29 మంది మానవ హక్కుల వేదిక వర్కింగ్ గ్రూప్ నిపుణులు ఆదివాసులు ఎదుర్కొంటున్న స్థితిగతులపై చర్చించి అన్ని దేశాల్లో ఆదివాసులు నిర్లక్ష్యాన్ని గురయ్యారని గుర్తించి ఆయా దేశాల పాలకులు ఆదివాసి సమస్యను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు చూపించాలని ఆదివాసుల అభివృద్ధి కృషి చేయాలని తీర్మానిస్తూ అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని 93లో నిర్ణయిస్తే 94 నుండి భారత దేశంలో ఆదివాసి దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. ఇది కూడా పాలకులు ఒక తంతుగా మార్చారు. ప్రపంచంలో ఆఫ్రికన్ దేశాల్లో ఉన్న ఆదివాసీల కంటే కూడా భారతదేశంలో ఆదివాసులు వెనుకబడి ఉన్నారని 1994 నుండి 2014 వరకు ఆదివాసుల అభివృద్ధి కృషి చేయమని ఐక్యరాజ్యసమితి సూచించింది ఉన్న ఆదివాసీలకు ఆసరాగా ఉన్న చట్టాలను సైతం మార్చివేస్తున్నారు 1980 అటవీ హక్కుల చట్టం ఆదివాసులకు సంరక్షణగా ఉంది ఈ చట్టాన్ని మార్చి 2023 ఆదివాసీలకు అటవీ సంరక్షణ నియమాల పేరుతో సవరణ చేసి తీసుకొచ్చిన ఈ చట్టం అత్యంత ప్రమాదకరమైనది అడవుల నుండి ఆదివాసుల గెంటివేతకి చట్టం దోహదపడు తుంది అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను అడవుల్లో ఉన్న కలప సంపదన అడవుల్లో ఉన్న భూములను కార్పొరేటీ కరణ చేయడానికి మోడీ సర్కార్ పూనుకున్నది గత 30 ఏళ్లగా ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరించే కార్పొరేట్ శక్తులు అష్టగతం చేసుకున్నాయి ఈరోజు అడవుల మీద వాటి కన్ను పడ్డాయి అంబానీ వంటి బడా పారిశ్రామికవేత్తలకు విదేశీ స్వదేశీ కార్పొరేట్ కంపెనీలకు మోడీ సహజ వనరులను అప్పనంగా అప్పగించడానికి ఈ చట్టాన్ని తీసుకొస్తున్నారు అభయారణ్యం పేరుతో జంతు సంరక్షణ పేరుతో ప్రాజెక్ట్ నిర్మించేటప్పుడు అనేక రకాల కారణాలతో ఆదివాసులు నిర్వాసితులుగాను మార్చుకున్నారు అడవుల నుండి ఆదివాసీల ఖాళీ చేస్తేనే వారు దోపిడీ యదేచ్ఛగా జరుగుతుందని భావించి ఆదివాసీలపై ఆపరేషన్ కరాగ్ తీసుకొచ్చారు మధ్య భారతంలో చత్తీస్గఢ్లో దండకారణ్యంలో ఉన్న విలువైన ఖనిజ సంపదను దోచుకోవడానికి పచ్చని అడవుల్లో నెత్తురు ప్రవాహంలో పారిస్తున్నారు ఆదివాసి బిడ్డలను అన్యాయంగా దుర్మార్గంగా చంపి వేస్తున్నారు గొప్ప ప్రజాస్వామికి దేశమని చెప్పుకుంటున్న దేశంలో ఆదివాసీల జీవించే హక్కు ప్రశ్నార్థకంగా మారింది ఆదివాసీలంతా ఆగస్టు 9 స్ఫూర్తితో ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని కార్పొరేట్ కరణకువ్యతిరేకంగా అడవులను సంరక్షించుకోవడానికి పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పోరాడాలని ఈ పోరాటాలకు సంఘీభావంగా విద్యార్థులు మేధావులు ప్రగతిశీల శక్తులు ప్రజాస్వామ్యవాదులు అండగా నిలబడాలని ఆయన కోరారు ఈ సదస్సులో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి బచ్చల బొజ్జి రెడ్డి మాట్లాడుతూ అడవిని అడవి సంపదలను తరతరాలుగా కాపాడుతున్నది ఆదివాసీలేనని పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న ఆదివాసి లేనని ఈ దేశంలో అనేక జీవవైవిధ్యాల అడవుల్లోనే జీవిస్తున్నాయని అడవులను సంరక్షించే ఆదివాసీలపై పాలకు దుర్మార్గ విధానాలు నశించాలని వాటికి వ్యతిరేకంగా సంఘటితంగా పోరాటాలి మనకు రక్షణగా నిలబడితే అని తెలిపారు అలాగే ప్రదర్శనమైన సంఘం జిల్లా నాయకురాలు బచ్చల సునీత సోమిరెడ్డి కోండ్ల కందం రెడ్డి స్థానిక గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

173 పాఠశాలలలో ఎన్నికలు... అత్యధిక చోట్ల తెదేపా మద్దతుదారుల విజయం

విశాలాంధ్ర-సాలూరు : సాలూరు పట్టణం మరియు మండలంలో 173 పాఠశాలలలో పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికలు గురువారం జరిగాయి.వీటిలో అత్యధిక చోట్ల తెదేపా మద్దతు దారులు విజయం సాధించారు.మామిడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఛైర్మన్‌గా కనకల రవణమ్మ,వైస్ చైర్మన్‌గా గంగవంశం శ్రీనివాసదేవ్‌లు, తోణాంలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ఎన్నికల్లో ఛైర్మన్‌గా బసవ రజిని,వైస్ ఛైర్మన్‌గా కొండగొర్రి.శ్రీను,మావుడి ఆశ్రమ పాఠశాలలో ఛైర్‌పర్సన్ వై.శ్రావణి,వైస్ ఛైర్మన్‌గా అన్నపూర్ణ, కూర్మరాజుపేట ఎంపియుపి పాఠశాలలో ఛైర్మన్ గా గుమ్మడి.వెంకటరమణ, వైస్ ఛైర్మన్‌గా కంటు.వరలక్ష్మి, పురోహితునివలసలో ఉన్న ఆదర్శపాఠశాల ఛైర్మన్‌గా బంకురు శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్‌గా గొల్లపల్లి ఈశ్వరమ్మలు ఎన్నికయ్యారు.

పోలీస్‌స్టేషన్లను జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి గురువారంనాడు జియ్యమ్మవలస, చినమేరంగి పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా పోలీసు స్టేషన్‌లోని రిసెప్షన్ కేంద్రం, రికార్డుల నిర్వహణ,ప్రాపర్టీ భద్ర పరిచే గదులు, కంప్యూటర్, సిబ్బంది విశ్రాంతి గదులును మరియు పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పలు ముఖ్యమైన రికార్డుల నిర్వహణ క్షుణ్ణంగా పరిశీలించి,రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. సిబ్బందికి కేటాయించిన విధులు, పనితీరును ఆరాతీశారు. పెండింగ్ కేసులు పై నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి గంజాయి,నాటుసారా అక్రమ రవాణాలు అరికట్టాలని, అసాంఘిక కార్యకలాపాలు నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. స్టేషన్ చుట్టుపక్కల పరిశరాలు పర్యవేక్షిస్తూ, భద్రతా ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకొని అధికారులకి తగు సలహాలిచ్చారు. ఆయనతోపాటు పాలకొండ డి.ఎస్పి జివి. కృష్ణా రావు,చినమేరంగి సిఐ బి.మంగరాజు, జియ్యమ్మవలస ఎస్సై పై.అనీష్, చినమేరంగి ఎస్ఐ ఇ.చిన్నంనాయుడులు సిబ్బంది పాల్గొన్నారు.

తహసిల్దార్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మండల తహసీల్దారుగా విధులు నిర్వర్తిస్తున్న సయ్యద్ మౌలానా పాజీలను గురువారం తాసిల్దార్ కార్యాలయంలో వైసీపీ మండల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదలను సమర్థవంతంగా సమన్వయంతో ఎదుర్కొన్న అధికారిగా ఆయన్ని కొనియాడారు. సాధారణ ఎన్నికల్లో సైతం ఆయన తనదైన శైలిలో సమస్య ఆత్మక ప్రాంతాల్లో సైతం విధిగా పర్యటిస్తూ పోలింగ్ స్టేషన్లకు కావలసిన ఏర్పాట్లు చేస్తూ ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా అధికారులను ప్రజాప్రతినిధులను సమన్వయం చేస్తూ ఎటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు నిర్వహించారని అన్నారు. ప్రజల మన్ననలు పొందిన అధికారిగా ఎప్పటికీ గుర్తుండి పోతారని వారన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్యనారాయణ, సీనియర్ నాయకులు మాచర్ల గంగయ్య, పెద్దమట్టపల్లి సర్పంచ్ పిట్ట రామారావు, బొడ్డు సత్యనారాయణ, చిక్కాల బాలు, మోడం నరేష్, కోటం జయరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండగా ఉండటమే లక్ష్యం : వి గాంధీబాబు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న వారికి అండగా ఉండటమే లక్ష్యమని ఏఎస్డిఎస్ సంస్థ డైరెక్టర్ వి గాంధీబాబు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోనివరద బాధిత కుటుంబాలకు గూంజ్ సంస్థ సహకారంతో ఏఎస్డిఎస్ సంస్థ ఆధ్వర్యంలో రూ.1200/- విలువ చేసే కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఎస్టి గుంపు 74, కొత్తూరు 48, రెడ్డి గుంపు 62, ఉదయభాస్కర్ కాలనీ మొత్తం 324 కుటుంబాలకు కిట్లను అందించడం జరిగినది. వరదలు సమయంలో ముంపు గ్రామాలకు సంస్థ వ్యవస్థాపక అధినేత గాంధీబాబు, ప్రభుత్వ అధికారులతో కలసి సంస్థ తరుపున వరద బాధితులకు సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నారు. ఈ సందర్భంగా గాంధిబాబు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో సంస్థ ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని తెలియజేసారు. ఎటువంటి అనారోగ్యంతో ఉన్నా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని, వరదలు వలన సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సంస్థ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, సౌజన్య గూంజ్ సంస్థ తిరుపతి రావు, శివశంకర్, తోడేం రాజు, ఏఎస్డిఎస్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాచిపెంట జెడ్పి హైస్కూల్ చైర్మన్‌గా యడ్ల రమేష్

విశాలాంధ్ర-పాచిపెంట : పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌గా యడ్ల రమేష్ ఎన్నికయ్యారు. గురువారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాల కమిటీ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి.ప్రసాద్ ప్రతిపాదించిన రమేష్‌ను మిగతా డైరెక్టర్లు అంతా కలిసి ఎన్నుకున్నారు. తెలుగుదేశం మద్దతు దారులకు వైసీపీ అనుకూల వ్యక్తుల నుంచి ఎటువంటి పోటీ లేకపోవడంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. వారందరికి ప్రధానోపాధ్యాయులు ఎన్నికల్లో గెలిచినట్లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ చైర్మన్ రమేష్ మాట్లాడుతూ హై స్కూల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

పాంచాలి హైస్కూల్ చైర్మన్‌గా వరలక్ష్మి : మండలంలో పాచిపెంటతో పాటు పంచాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ మద్దతు దారులు దండి వరలక్ష్మి గెలుపొందినట్లు పంచాయతీ సర్పంచ్ గూడేపు యుగంధర్ తెలిపారు. వరలక్ష్మిని 14 మంది డైరెక్టర్లు పాఠశాల కమిటీ చైర్మన్‌గా ఎన్నుకున్నట్లు తెలియజేశారు.

జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎంసి కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలో 1598 పాఠశాలల్లో గురువారంనాడు జరిగిన ఎన్నికలకు గాను 1580 పాఠశాలల్లో చైర్మన్ ,వైస్ చైర్మన్లను తల్లిదండ్రులు ఎన్నుకోగా 18పాఠశాలల్లో ఎన్నికలను వివిధ కారణాలతో వాయిదా పడినట్లు జిల్లా అధికారులు ఒకప్రకటనలో తెలిపారు. పార్వతీపురంలో 115 పాఠశాలకు 115, బలిజిపేటలో 56 పాఠశాలలకు 47, సీతానగరంలో 63 పాఠశాలలకు 59 పాఠశాలలో ఎన్నికలు పూర్తయ్యాయి. కురుపాంలో 174 పాఠశాలలకు 173, కొమరాడలో 127 పాఠశాలలకు 127, గరుగుబిల్లిలో55 పాఠశాలకు 55, జియ్యమ్మవలసలో 96 పాఠశాలలకు 94, గుమ్మలక్ష్మిపురంలో 174 పాఠశాలలకు 174 ఎన్నికలు పూర్తయ్యాయి. సాలూరులో 172 పాఠశాలలకు 172, మక్కువలో 84 పాఠశాలలకు 84, పాచిపెంటలో 121 పాఠశాలకు121 ఎన్నికలు పూర్తయ్యాయి. పాలకొండలో 59 పాఠశాలలకు 59, వీరఘట్టంలో 62 పాఠశాలలకు 61, సీతమ్మ పేటలో175 పాఠశాలలకు 175, భామినిలో 66 పాఠశాలలకు 64 పాఠశాలల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. మిగిలిన 18 పాఠశాలలకు సంబంధించి ఉన్నతాధికారుల నుండి ఆదేశాలువచ్చిన పిదప నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

వరదలు, పారిశుధ్యంపై సమవేశం

విశాలాంధ్ర-ఎటపాక : మండలం గుండాల సచివాలయంలో స్థానిక సర్పంచ్, పురుషోత్తపట్నం సర్పంచ్ ఆధ్వర్యంలో ముందస్తు వరదలు, పారిశుధ్యంపై గ్రామసభ సమావేశం ఎటపాక మండలం గుండాలలో నిర్వహించారు. పలు అంశాల మీద స్థానిక ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో విపరీతంగా కురుస్తున్న వర్షాల కారణంగా, వాగులు, వంకలు, కాలువలు, చెరువులు, అలుగులు, బాగా పొంగిపొర్లుతున్నాయి కావున ప్రజల అటువైపునకు వెళ్లకూడదని మరియు గోదావరి కూడా మళ్లీ పెరిగే అవకాశాలు ఉన్నాయనీ, కావున వరద ముంపునకు గురయ్యేటువంటి కుటుంబాలు ఏవైతే ఉన్నాయో వారందరూ కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా వర్షాకాలంలో ఇంట్లో మన పరిసరాలలో వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా చూడాలని, ఒకవేళ ఉన్నట్లయితే, ఆ నిల్వ ఉన్న నీటిలో చిన్న పురుగులుగా తయారై, తద్వారా దోమలుగా తయారయ్యే ప్రమాదం ఉంటుందని సూచించారు. అంతేకాకుండా వర్షాల కారణంగా ఆస్తమానం తడవడం వలన విష జ్వరాలు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి కావున జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. మరియు ఇళ్లలో దోమల బారి నుండి కాపాడుకొనుటకు దోమతెరలు ఉపయోగించాలని సూచించారు. సచివాలయ అధికారులకు ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రం చేసుకుంటూ బ్లీచింగ్ చల్లాలని, మెడికల్ సిబ్బంది ఎప్పటికప్పుడు మెడికల్ క్యాంపులు కండక్ట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్, పంచాయతీ సెక్రెటరీ నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎస్,ఏం సి ఎన్నికలు జరుగుతాయని విద్యార్థుల తల్లిదండ్రులు సిద్ధంగా ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురావు గురువారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులు ఎన్నిక 17 ఆగష్టు 2024 రోజున జరుగుతుందని ఇందులో పోటీ చేయదలిచే వారు తప్పనిసరిగా అదే పాఠశాలలో విద్యను అభ్యసించే పిల్లల తల్లిదండ్రులై ఉండాలని అన్నారు. ప్రతి తరగతి నుండి ముగ్గురు తల్లిదండ్రులను ఎంపిక చేస్తామని మొత్తం తరగతులకుగాను 24 మందిని ఎంపిక చేస్తామని వారి ఓటింగ్ పద్ధతి ద్వారా చైర్మన్,వైస్ చైర్మన్ ,సభ్యులు ను ఎన్నుకుంటామని అందులో ఎస్సీ, ఎస్టీకి చెందిన వారు ఇద్దరు ఎంపిక చేస్తామని వారు మహిళలై ఉండాలని పోటీ పడే అభ్యర్థులు ముగ్గురు పిల్లలు కలిగిన వారు అనర్హులని తెలిపారు. అందుకు ఓటర్ జాబితా పాఠశాల నోటీస్ బోర్డ్ నందు ప్రదర్శించడం జరిగిందని ఆ ఓటర్ జాబితా నందు అభ్యంతరాలను 12 ఆగష్టు 2024 తేదీలోగా తెలియజేయాలన్నారు.

ఆదివాసి దినోత్సవ నిర్వహణపై సమీక్ష తహసిల్దార్

విశాలాంధ్ర-గంగవరం : ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 9, పదవ తేదీలలో నిర్వహించబోయే కార్యక్రమాలపై మండలస్థాయి అధికారులతో, ఆదివాసి సంఘ సభ్యులతో తహసిల్దార్ సత్య సులోచన తహసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించబోయే కార్యక్రమాలపై పలు సూచనలు, కార్యక్రమాల వివరాలు వివరించారు. ఈకార్యక్రమంలో పలు ఆశ్రమ పాఠశాలల హెచ్ఎంలు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

49 ఎస్ఎంసిలకు ఎన్నికలు పూర్తి

విశాలాంధ్ర-బలిజిపేట : మండలంలోని 56 స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికలకు సంబంధించి 49 స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి-1 సామల సింహాచలం తెలిపారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికలు నిర్వహించేందుకు తగిన సంఖ్యలో కోరం లేకపోవడంతో మండలంలోని చిలకలపల్లి, నారాన్నాయుడువలస హైస్కూల్లోను, పి.చాకరాపల్లి, అజ్జాడ, పెద్దింపేట, ఎస్ఎన్ వలస, గంగాడలోని రెండు ప్రాథమిక పాఠశాలలో, పెదపెంకి-1 పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికలు వాయిదా వేయడం జరిగిందన్నారు. వాయిదా పడిన ఎస్ఎంసి పాఠశాలల వివరాలను జిల్లా విద్యా శాఖాధికారికి తెలియజేస్తామని, తదుపరి ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం మరలా వాయిదా పడిన స్కూల్స్‌లో ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

నేడు సీతంపేట ఐటిడిఏలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సీతంపేట : ఐటీడీఏలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి టి.రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఐటీడీఏ ముఖ ద్వారం వద్ద ఉన్న అడవి తల్లి విగ్రహానికి పూజలు జరిపి సందమ్మ తల్లి పూజల అనంతరం ఎన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ స్టేడియం సభ ప్రాంగణంలో విద్యార్థులతో సాంస్కృత కార్యక్రమాలు, ఆదివాసీల వారి కట్టు,బొట్టు, భాష నేటి తరానికి తెలిసే విధంగా ప్రదర్శనలు జరుపుతారు అని తెలిపారు. పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక. జయకృష్ణ హాజరవనున్నారని తెలిపారు. ఐటీడీఏలో వివిధ శాఖలకు సంబంధించి స్టాల్ ఏర్పాటు చేయనున్నారని తెలిపారు, ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు సంబంధించి వివిధ ప్రాంతాల నుండి సుమారు 2000 మంది హాజరవుతారని తెలిపారు. మన్యంలో సీనియర్ సిటిజన్స్, మరియు వివిధ పోటీ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులతో పాసైన విద్యార్థులను ప్రశంసించి, సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు.

తోటపల్లి జలాశయం నుండి మూడు జిల్లాలకు సాగునీటి వసతికి ప్రతిపాదనలు

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా తోటపల్లి జలాశయం కుడి ప్రధాన కాలువ ద్వారా పార్వతీపురం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలోని 17 మండలాలలోని సుమారు1,31,221 ఎకరాలకు సాగునీరు కల్పించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేసామని ఎస్.జి.ఎల్,టి.బి. టి డివిజన్1 కార్య నిర్వాహక ఇంజనీరు ఆర్. రామచంద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కొత్త కుడిప్రధాన కాలువ 117.89 కిలోమీటర్ల పొడవునా 450 చెరువులకు సాగునీరు అందిస్తున్నామన్నారు. తోటపల్లి బ్యారేజి ప్రాజెక్టు విభాగం-1 పరిధిలో ప్రతిపాదిత 20,521 ఎకరముల ఆయకట్టుకు గాను ఇప్పటికే సుమారుగా 9,212 ఎకరాలకు సాగునీరు సదుపాయం కల్పించడం జరిగినదని తెలిపారు. 2024 ఖరీఫ్ సీజన్ కి తోటపల్లి ప్రాజెక్ట్ కుడి ప్రధాన కాలువ ద్వారా జూన్ 28 న సాగు నీటిని విడుదల చేయడం జరిగిందని వివరించారు.ఈప్రాజెక్టు పరిధిలో పార్వతీపురం మన్యం జిల్లా, విజయనగరం జిల్లాలలోని పిల్లకాలువల త్రవ్వకం కొరకు 12.02 ఎకరముల జిరాయితీ భూమిని సేకరించవలసి ఉన్నదని,25.98 ఎకరముల డి-పట్టా భూమి కూడా రైతులతో సమస్యల వలన పిల్ల కాలువల తవ్వకం జాప్యం జరుగుతున్నదని అన్నారు. తోటపల్లి ప్రాజెక్ట్ కుడి కాలువలోని బొమ్మికపాడు పిల్లకాలువ నుండి పూను బుచ్చంపేట, దయానిధిపురం గ్రామములకు, అరసాడ పిల్లకాలువ నుండి గాదెలవలస గ్రామముకు సాగునీరు అందించవలసి ఉన్నదని అన్నారు. పిల్లకాలువల నిర్మాణము పూర్తి అయినా గాని పిల్లకాలువ త్రవ్వకానికి కావలసిన భూసేకరణ పూర్తి కాలేదు. ఈ పిల్ల కాలువల కొరకు సేకరించవలసిన భూములలో పూను బుచ్చంపేట, దయానిదిపురం గ్రామంలలో డి-పట్టా భూమి ఉన్నందని,డి-పట్టా భూములకు నష్టపరిహారం ఇవ్వకుండా కాలువ త్రవ్వడానికి రైతులు అంగీకరించడం లేదని తెలిపారు. ఈప్రాజెక్టు విభాగం పరిధిలో తొమ్మిది పిల్ల కాలువలకు గాను ఆరు పిల్లకాలువ త్రవ్వకములు కొన్ని సమస్యలు ఉన్నాయని, సాధ్యమైనంత తొందరలోనే సమస్యను పరిష్కరించి, పిల్లకాలువల తవ్వకం పనులు పూర్తి చేయడానికి గుత్తేదారు సిద్ధంగా ఉన్నారని వివరించారు.

పాఠశాలల ఎస్ఎంసి కమిటీల చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికల ఫలితాలు

విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్‌గా పలగ్ర శ్రీదేవి, వైస్‌చైర్మన్‌గా ఎలగాడ ఆదినారాయణలను ఎన్నుకున్నట్లు ఉన్నత పాఠశాల హెచ్ఎం ఇల్లా ప్రసన్న లక్ష్మి తెలిపారు. సీతానగరం ప్రాథమిక పాఠశాల కమిటీచైర్మన్‌గా దండి మహేష్, అప్పయ్యపేట ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్ గా అమరాపు నాగమణి వైస్ చైర్మన్‌గా సబ్బాన శ్రీను, పెదభోగిలి ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా ఆకుల సుమన్, బుడ్డిపేట ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా పొట్నూరు శంకర్రావులను తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్‌గా పెదదిరెడ్ల ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ గా బోనెల శంకరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు హెచ్ఎం ఓలేటి తవిటినాయుడు తెలిపారు. గాదెలవలస ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ గా మూడేళ్ల జగన్మోహన్, వైస్ చైర్మన్‌గా ఆవాల భారతిలనుఎన్నుకున్నట్లు హెచ్ ఎం మూడడ్ల శంకర్రావు తెలిపారు. బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్‌గా ఈదుబిల్లి వెంకటనాయుడు వైస్ చైర్మన్‌గా బోను స్వాతిలను ఎన్నుకున్నట్లు హెచ్ఎం రామక్రిష్ణ తెలిపారు. నిడగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోరంలేక 7వ తరగతి ఎన్నిక వాయిదా పడగా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగలేదని హెచ్ఎం మనోజ్ తెలిపారు. ఈ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా పోరాపు సురేష్, వైస్ చైర్మన్‌గా దేవతల చిన్నమ్మలు, మరో ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా తాడి చిన్నమ్మలు, వైస్ చైర్మన్‌గా గొట్టాపు వాసులను ఎన్నుకున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. చినఅంకలం ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా బెవర జానకి, వైస్ చైర్మన్‌గా బద్ద జ్యోతిని ఎన్నుకున్నట్లుఎన్నుకున్నట్లు ఉపాధ్యాయులు అప్పల నాయుడు, దొగ్గ షైహన్, శంకర్రావులు తెలిపారు. బక్కుపేట ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా సామంతుల ప్రసాద్ వైస్ చైర్మన్‌గా డి.సరోజిని, కాసాపేట ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా ఎజ్జల.గౌరీ శంకర్, వైస్ చైర్మన్‌గా ఎం.చిన్నమ్మలు, సుమిత్రాపురం ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా రౌతురమ, వైస్ చైర్మన్‌గా పి.రమాదేవి, రామవరం ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా పత్తిగుల్ల సావిత్రి, కృష్ణరాయపురం ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా పైల కృష్ణవేణి, వైస్ చైర్మన్‌గా ఎం కామేశ్వరరావు, నీలకంఠాపురం ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా రౌతు పార్వతి, వైస్ చైర్మన్‌గా బొమ్మి రమేష్, కామన్నదొరవలస ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా బొప్పాది రాము, వైస్ చైర్మన్ గా పెంకి పెంటమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోటసీతారాంపురం ప్రాథమికోన్నత పాఠశాల స్కూల్ చైర్మన్‌గా చప్ప విజయ్ బాస్కర్, వైస్ చైర్మన్ గాకొట్నాన శ్రావణిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఇప్పలవలస ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా మరడాన రాము, వైస్ చైర్మన్‌గా శిల్లా విజయలక్ష్మి, పాపమ్మవలస ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా మరడాన ధనుంజయరావు, వైస్ చైర్మన్‌గా పట్నాన మౌనికలను ఎన్నుకున్నారు. వణుకు పేట ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా పారిశర్ల శిరీషను ఎన్నుకున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.

సికిల్ సెల్ ఎనీమియా బాధితులు తరచు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

దారకొండ పిహెచ్‌సి వైద్యాధికారి డీకే హిమబిందు

విశాలాంధ్ర-సీలేరు... సికిల్ సెల్ ఎనీమియా బాధితులు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే.హిమబిందు అన్నారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో దారకొండ ఆశ్రమ ఉన్నత పాఠశాల, చిన్న గంగవరం గ్రామాల్లో సికిల్ సెల్ ఎనీమియాపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళా జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మాట్లాడుతూ జన్యుపరమైన లోపం కారణంగా సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి సంక్రమిస్తుందన్నారు. ఈవ్యాధి సోకిన బాధితుల్లో రక్త కణాలు కొడవలి ఆకారంలో ఉంటాయన్నారు. ఆరోగ్యవంతుడైన వ్యక్తుల్లో రక్త కణాలు 120 రోజులు తరువాత నిష్క్రమిస్తాయని, సికిల్ సెల్ ఎనీమియా బాధితుల్లో కేవలం 25 రోజుల్లోనే రక్తకణాలు నిష్క్రమిస్తాయన్నారు. కొత్త కణాల ఉత్పత్తి లోను తీవ్ర జాతీయం జరుగుతుందని, దీంతో బాధితుల్లో ఆవేశం, శ్వాస సంబంధమైన ఇబ్బందులు, రక్తహీనత సమస్యలు తలెత్తుతాయన్నారు. సికిల్ సెల్ ఎనీమియా బాధితులు వైద్యుల పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. హిమోగ్లోబిన్ శాతం తగ్గితే రక్తం పెట్టడం జరుగుతుందన్నారు. వైద్యుల పర్యవేక్షణలో మందులు క్రమంగా వాడడం వల్ల బాధితులు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆమె తెలిపారు. సికిల్ సెల్ ఎనీమియా బాధితులు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయరాదన్నారు. సికిల్ సెల్ ఎనీ మియా పై ప్రజల్లో సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈవో పోతురాజు, ఎమ్మెల్ హెచ్‌పి లు నాగమణి, లోవ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంజాయి గుడుంబా సప్లైదారులపై ఉక్కు పాదం

ఎస్పీ మాధవరెడ్డి

విశాలాంధ్ర-సీతంపేట : దోనుబాయి పోలీస్ స్టేషన్ను పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మన్యం ప్రాంతంలో గంజాయి, గుడుంబా, కైని, గుట్కాలు సప్లై చేసే వారిపై ఉక్కు పాదం మోపి క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని అటువంటి వారిపై ప్రత్యేక నిఘా పోలీసు బృందాలు పెట్టడం జరిగిందని తెలిపారు. మన్యంలో నాటుసారా తయారీ అరకట్టాలని తెలిపారు పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా క్లియర్ చేయాలని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బంది విధుల నిర్వహణలో ఎలెర్ట్‌గా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ డిఎస్పి జీవి కృష్ణారావు, సీఐ చంద్రమౌళి, ఎస్సై అనిల్ పాల్గొన్నారు.

కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-బెలగాం : పశ్చిమ బెంగాల్ మాజీ సిఎం, సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం పార్టీ ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఈమేరకు పార్వతీపురం సుందరయ్య భవనంలో బుద్ధదేవ్ చిత్రపటానికి సంతాపం ప్రకటించి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ, రాష్ట్ర కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, సిఐటియు నాయకులు తులసీరామ్ మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య 11 ఏళ్ల పాటు 2000 నుంచి 2011 వరకు సిఎంగా బాధ్యతలు నిర్వర్తించారని, బెంగాల్‌లో సుమారు 34 ఏళ్లు వామపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని ఏలాయన్నారు. నేటి ఉద్యమాల్లో కార్మికులు ప్రజలు, యువతకు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె. రామస్వామి, పట్టణ నాయకులు బి. సూరిబాబు, కె. రాజశేఖర్, సిఐటియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ నాయకులు భాస్కరరావు, గంగాధర్, రాంబాబు, విద్యార్థి నాయకులు పండు, రాజు, అఖిల్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు నివాళులర్పించారు.

ప్రశాంతంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-సీతంపేట : మండలం మల్లి ఆశ్రమ పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినవి. ఈ ఎస్ఎంసి ఎన్నికల్లో చైర్‌పర్సన్‌గా కె.జ్యోతి, వైస్ చైర్మన్‌గా ఏ.చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఉప విద్యా శాఖ అధికారి పి.నారాయుడు పాల్గొన్నారు. అదేవధంగా సీతంపేట మండలంలో 168 ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎంసి కమిటీలు ఎన్నుకోబడ్డాయని ఎంఈఓ ఆనందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు హాజరయ్యారు.

రేవతిరావు చిరస్మరణీయుడు

విశాలాంధ్ర-పొందూరు: రైతాంగ ఉద్యమ నేత, యంగ్ స్టార్ యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు అనకాపల్లి రేవతీరావు మృతి తీవ్ర లోటుగా యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ ఫౌండర్ కాళ్లకూరి శాంతారాం అన్నారు. స్థానిక పట్టుశాలి కళ్యాణ మండపంలో యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ సౌజన్యంతో నిర్వహించిన సంతాప దినానికి గ్రామానికి చెందిన పలు ప్రజాసంఘాలు రాజకీయ నేతలు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. ముందుగా రేవతి రావు చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు.ప్రజా సమస్యలపై స్పందించి అనేక సేవా కార్యక్రమాలు చేసిన రేవతి రావు ఎప్పుడు చిరస్మరణీయుడైనని వక్తలు కొనియాడారు. పట్టణ టిడిపి అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి ని కోల్పోవడం దురదృష్టంగా భావించారు. పట్టణ టీడీపీ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి శ్రీ రంగ నాయకులు మాట్లాడుతూ ప్రజలతో మమేకమై నిరంతరం యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ బాటలో నిలిచిన రేవతి రావు సేవా భావంతో పనిచేసి జనం మనిషిగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోఏపీటీ ఎఫ్ సంఘ ఉపాధ్యాయ నేత దండా సూరిబాబు మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి,అట్ల చంద్రశేఖర్,పట్నాల వెంకటరమణ, మల్లిక బుజ్జి%శీ%గరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రణాళిక ఉండాలి

విశాలాంధ్ర-ఆమదాలవలస : గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఎంపీడీవో ఎస్ వాసుదేవరావు అన్నారు. ఏపీఎస్ ఐఆర్ పంచాయతీరాజ్ ఆర్ జి ఎస్ ఏ ప్రణాళిక లో భాగంగా సర్పంచులు మరి యు పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ కార్యా లయం ఆమదాలవలస మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్య క్షతన ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సర్పంచులకు మ రియు పంచాయితీ కార్య దర్శుల కు గ్రామపంచాయతీ విధులు అధికారాలు బాధ్యతలు, పారిశు ధ్యం ఘన వ్యర్థాల నిర్వహణ లో గ్రామ పంచాయతీల పాత్ర, చెత్త సేకరణ తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట, వర్మీ కంపోస్ట్ తయారీ విధానం, గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళిక తయారీ విధా నము ఎల్ఈడి వీధి దీపాల ఏర్పాటు మరియు నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ అందిం చనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ ఐ ఆర్ డి అబ్జర్వర్ నాగరాజు డి పి ఆర్ సి జిల్లా కో ఆర్డినేటర్ పి వెంకట్ రాజు సంద ర్శించి సూచనలు చేశా రు. ఈ శిక్షణ కోర్స్ కోఆర్డినేటర్గా ఎంపీ డీవో వాసుదేవరావు, మరి యు అసిస్టెంట్ కోర్స్ కో-ఆర్డి నే టర్ ఈ ఓ పి ఆర్ టి డి గోవింద రావు, రిసోర్స్ పర్సన్స్ గా బి నాగరాజు, బి స్టాలిన్, వి విక్రమ్, పి రాము, టి అభిలాష్ లు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.